క్లుప్తంగా

వెంకటేశ్వరస్వామికి ధనుర్మాస పూజలు



ధనుర్మాస పూజల్లో పాల్గొన్న భక్తులు

పొదలకూరు: పట్టణంలోని శ్రీలక్ష్మీ గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున వెంకటేశ్వరస్వామికి, శ్రీలక్ష్మీ గోదాదేవి అమ్మవార్లకు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు ఈ పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

బాబా మందిరంలో విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

పొదలకూరు: పట్టణంలోని శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో గురువారం బాబాకు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అలంకరణ, అష్టోత్తర, సహస్ర నామ పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం మందిరంలో భక్తులు భజనలు చేశారు. రాత్రి బాబాకు పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు బాబాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శేజ్ హారతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి.

విద్యార్థుల రక్తదానం



కొడవలూరు: నెల్లూరు నగరంలోని ధనలక్ష్మీపురంలో విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కొడవలూరు మండలం నార్తురాజుపాళెంలోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 124 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అక్కడి శిబిరానికి వెళ్లి 124 యూనిట్ల రక్తదానం చేశారు. నార్తురాజుపాళెం నుంచి స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానం చేసిన విద్యార్థులు, వారిని ప్రోత్సహించిన కళాశాల చైర్మన్, డైరెక్టర్ పెనుబల్లి బాబునాయుడు, పి.కృష్ణచైతన్యలను ఫౌండేషన్ నిర్వాహకుడు శ్రీపతి రాము అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.కుమార్‌బాబు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారి టి.సుబ్రహ్మణ్యం, సీడీఈ సెల్ కోఆర్డినేటర్ ఎస్.నర్మద పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన



ప్రాథమిక పాఠశాలలో పరీక్ష నిర్వహణను పరిశీలిస్తున్న ఎంఈఓ వసంతకుమారి

కొడవలూరు: ఒకటి నుంచి పది తరగతుల విద్యార్థులకు జరుగుతున్న సమ్మెటివ్ అసెస్‌మెంట్-1(ఎస్‌ఏ-1) పరీక్ష కేంద్రాలను ఎంఈఓ జి.వసంతకుమారి గురువారం పరిశీలించారు. మండలంలోని నార్తురాజుపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 376 మంది 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు, స్థానిక ప్రధాన ప్రాథమిక పాఠశాలలో 104 మంది విద్యార్థులు ఎస్‌ఏ-1 పరీక్ష రాస్తున్నారు. ఈ కేంద్రాలను ఎంఈఓ పరిశీలించారు. ఆమె వెంట జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి.ఓబులేసు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సి.మోహన్‌రావు ఉన్నారు.

సభలకు అనుమతి తప్పనిసరి



మాట్లాడుతున్న సీఐ వేమారెడ్డి

ముత్తుకూరు: బహిరంగ ప్రదేశాల్లో సభలు, సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించేందుకు నిబంధనల ప్రకారం ఎస్పీ విజయరావు నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని కృష్ణపట్నం సీఐ వేమారెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, అనుమతించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు పాలనంతా అస్తవ్యస్తం

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



పొదలకూరు: కొత్తగా మంజూరైన పింఛన్‌ను లబ్ధిదారుకు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు: చంద్రబాబు గత పాలనంతా అస్తవ్యస్తమేనని, ఆయన ఎక్కడ పాదం మోపినా అరిష్టమేనని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లను స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం లబ్ధిదారులకు మంత్రి కాకాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా, పరిపాలనా పరమైన ఇబ్బందులు వచ్చినా దాని వెనుక ప్రతిపక్షనేత చంద్రబాబు ఉంటారని ఆరోపించారు. పింఛన్లు తీసుకుంటున్న కొంతమందికి నోటీసులు ఇవ్వడానికి కారణం చంద్రబాబేనన్నారు. గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిర్వహించిన పల్స్ సర్వే తప్పుల తడకగా జరిగిందన్నారు. కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరినీ కలిపి చూపించడంతో వారిలో ఒకరికి కారు ఉన్నా, ఉద్యోగం వల్ల, ఇంట్లో ఏసీ వినియోగిస్తున్నా ఆ ప్రభావం పింఛనుదారులపై పడిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్‌కార్డుల నుంచి వేరుపరచి అర్హులైన వారికి పింఛన్లను అందజేసినట్లు తెలిపారు. 300 యూనిట్లు మించి కరెంట్ బిల్లు వస్తున్న వారికి నోటీసులు ఇచ్చారని, అందుకు తగిన కారణాలు చూపించిన వారి పింఛన్లను తొలగించలేదని స్పష్టం చేశారు. అధికారులు సైతం ఉదారంగా వ్యవహరించారని తెలిపారు. ఈలోపే ప్రతిపక్ష టీడీపీ రాద్ధాంతం చేసి ప్రభుత్వం పింఛన్లు తొలగిస్తున్నట్లు విషప్రచారానికి దిగిందని మంత్రి మండిపడ్డారు. పొదలకూరు మండలంలో 10,137 మందికి పింఛన్లు అందజేస్తున్నామని, ఇందులో 320 నూతన పింఛన్లు ఉన్నట్లు తెలిపారు. పొదలకూరు మండలంలో గత ప్రభుత్వంలో అందించిన పింఛన్ల కన్నా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2 వేల పైచిలుకు మందికి పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, ఎంపీడీఓ నగేష్‌కుమారి, తహసీల్దార్ ప్రసాద్, వైస్ ఎంపీపీలు వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, సోమా అరుణ, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎస్‌కే షాకీరాబేగం, జి.శ్రీనివాసులు, రావుల దశరథరామయ్యగౌడ్, సుగుణమ్మ, చెంచమ్మ, సర్పంచ్ చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊహించని స్థాయిలో పింఛన్ల మంజూరు

తోటపల్లిగూడూరు: ఏ ఒక్కరూ ఊహించని స్థాయిలో పెద్ద ఎత్తున సామాజిక పింఛన్ల మంజూరు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. తోటపల్లిగూడూరు మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను గురువారం తోటపల్లిగూడూరులో జరిగిన కార్యక్రమంలో మంత్రి కాకాణి చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 38,124 మందికి పింఛన్లు ఇస్తుండగా మరో 1,423 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే తోటపల్లిగూడూరు మండలానికి సంబంధించి నూతనంగా మరో 289 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశామన్నారు. అనంతరం నూతన పింఛన్ లబ్ధిదారులకు మంత్రి కాకాణి కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, వైస్ ఎంపీపీ కంజి నీలమ్మ, నాయకులు కావలిరెడ్డి రంగారెడ్డి, టంగుటూరు పద్మనాభరెడ్డి, మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్, గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, మాచిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోడూరు పురంధర్‌రెడ్డి, ఈదూరు రామాచార్యులు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, ఎంపీడీఓ హేమలత, తహసీల్దార్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.



తోటపల్లిగూడూరు: లబ్ధిదారుకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నేడు గంగపట్నంలో ఎమ్మెల్యే పర్యటన

ఇందుకూరుపేట: కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శుక్రవారం మండలంలోని గంగపట్నం పంచాయతీ పరిధిలో పర్యటించనున్నారని ఎంపీడీఓ కల్పన గురువారం తెలిపారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఉదయం పల్లిపాళెం గ్రామంలో నిర్వహిస్తారని తెలిపారు. ఇందుకూరుపేట మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను మధ్యాహ్నం లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా గంధ మహోత్సవం



గంధ మహోత్సవంలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు

బుచ్చిరెడ్డిపాళెం: స్థానిక ఖాజానగర్‌లో వెలసిన ఆస్తానయె-ఖాదిరియా దర్గా వద్ద గురువారం గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ పీఠాధిపతి ఖాజా అబుల్ ఇర్ఫాన్‌షా మహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఖాలిది ఖాదరి ఆధ్వర్యంలో ఈ గంధ మహోత్సవాలను నిర్వహించామన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వలంటీర్ మృతికి సంతాపం



వలంటీర్ అఖిల(ఫైల్)

కోవూరు: మండలంలోని పడుగుపాడు చంద్రమౌళినగర్ గిరిజనకాలనీకి చెందిన వలంటీర్ కొమరగిరి అఖిల గురువారం మృతిచెందారు. నిండా 25 సంవత్సరాలు నిండని వలంటీర్ అఖిల డిసెంబర్ 1వ తేదీన రెండో బిడ్డకు జన్మనిచ్చింది. సరిగా 25 రోజులు గడవక ముందే బాలింత తలలో రక్తం గడ్డ కట్టింది. దీంతో ఆమె భర్త లక్షల రూపాయలు అప్పు చేసి మరీ చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది. మరలా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అఖిల మృతిచెందింది. వలంటీర్ మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే ప్రసన్న సంతాపం

వలంటీర్ అఖిల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందిన విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అలాగే డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, పడుగుపాడు ఉప సర్పంచ్ ఎస్‌కే అహమ్మద్, ఎంపీడీఓ శ్రీహరి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

సర్టిఫికెట్ల పరిశీలన రేపు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): పారామెడికల్ కోర్సుల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికెట్లను శనివారం పరిశీలించనున్నామని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో నగరంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయానికి ఉదయం పది గంటలకు హాజరుకావాలని సూచించారు.

ఆలూరుపాడులో 'ఫ్యామిలీ డాక్టర్'

కొడవలూరు: మండలంలోని ఆలూరుపాడులో కొడవలూరు పీహెచ్‌సీ వైద్య బృందం ఆధ్వర్యంలో గురువారం 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీ ద్వారా 55 మందిని పరీక్షించి మందులు అందజేయడంతోపాటు ఓపీకి రాలేని స్థితిలో ఉన్న నలుగురి ఇళ్ల వద్దకే వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించి సూచనలిచ్చారు. అనంతరం వైద్యాధికారి ఎం.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బృహత్తర కార్యక్రమం 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం ద్వారా ఆస్పత్రికి రాలేని వారి ఇళ్ల వద్దకు కూడా వైద్యులు వెళ్లి చికిత్స చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎస్ ఎస్.సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ సీహెచ్ సుష్మ, హెచ్‌ఏలు ఎ.వెంకట్రావు, జి.నదియ, ఆశా కార్యకర్త ఈ.పద్మ పాల్గొన్నారు.



రోగి ఇంటి వద్దకే సూచనలిస్తున్న వైద్యబృందం

వృద్ధుడి ప్రాణాలు కాపాడిన పోలీసు సిబ్బంది

- అభినందించిన ఎస్సై సుబ్బారావు

కొడవలూరు: బురదలో కూరుకుపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధుడిని విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది కాపాడారు. ఈ ఘటన మండలంలోని నార్తురాజుపాళెం జాతీయ రహదారి పక్కన ఉన్న పొలాల్లో గురువారం సాయంత్రం చోటుచేసుకొంది. ప్రత్యక్ష సాక్షుల వివరాల మేరకు హైవే పెట్రోలింగ్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ప్రసాద్, మొబైల్ డ్రైవర్ సుధాకర్ జాతీయ రహదారి పక్కనున్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద విధులు నిర్వహిస్తున్నారు. అక్కడికి ఎదురుగా ఉన్న పొలాల్లో ఓ వృద్ధుడు బురదలో కూరుకుపోయి ప్రాణాపాయస్థితిలో పోరాడుతుండడాన్ని పోలీసులు గమనించారు. వెంటనే అక్కడికి చేరుకొని బురదలో ఇరుక్కుపోయిన వృద్ధుడిని కాపాడి చికిత్సనిమిత్తం నెల్లూరులోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వృద్ధుడి వివరాలను ఆరా తీయగా నెల్లూరు వెంకటేశ్వరపురానికి చెందిన యానాదయ్యగా గుర్తించారు. అతని కుమారుడు శీనయ్యకు సమాచారం అందించారు. యానాదయ్య ఇంట్లో వారిపై అలిగి పారిపోయి వచ్చినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఎస్సై జి.సుబ్బారావు తెలిపారు. ప్రాణాలు కాపాడిన సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



కుళాయి వద్ద శుభ్రం చేసుకుంటున్న వృద్ధుడు

ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు

- ఒక్క సచివాలయ పరిధిలోనే రూ.32 కోట్లు లబ్ధిదారులకు అందజేత
- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి ముంగిటకే అందిస్తున్నారని, అందులో భాగంగానే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని సచివాలయం-5 పరిధిలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ క్రియాశీలకంగా పనిచేస్తోందని కొనియాడారు. వలంటీర్ల ద్వారానే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరుతున్నాయని తెలిపారు. ఒక్క కోవూరు సచివాలయం-5 పరిధిలోనే 2,230 కుటుంబాలకు రూ.32 కోట్ల సంక్షేమ ఫలాలు అర్హులకు అందాయని తెలిపారు. గమ్మళ్లపాళెంలో ఒకే కుటుంబం రూ.10.12 లక్షలు సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొందడం ఒక చరిత్ర అన్నారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ డి.నిరంజన్‌బాబురెడ్డి, నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పి.రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, ఎంపీపీ టి.పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, సర్పంచ్ విజయ, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యుడు జుబేర్ బాషా, తురక భాస్కర్, అనూప్‌రెడ్డి, ప్రసాద్, చిరంజీవి, మల్లికార్జున, శీను, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

రాష్ట్రస్థాయి పోటీలకు గంగపట్నం విద్యార్థులు

ఇందుకూరుపేట : ఈనెల 20వ తేదీ నుంచి శ్రీకాకుళంలో జరుగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గంగపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కె.చలపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులు ఆఫ్రిన్, చషియా భాను, ఇందు, సమీర, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్.ముజీర్‌ను గురువారం పాఠశాలలో అభినందించారు. ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గోపీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

5 నెలల్లో 50 వేల ఇళ్ల సందర్శన



బుచ్చిరెడ్డిపాళెం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఘనత

బుచ్చిరెడ్డిపాళెం: అడుగు వేసేందుకు పాదం అనుకూలించలేదు. ఆరోగ్యం కూడా సహకరించలేదు. అయినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ 5 నెలల వ్యవధిలో 90 రోజులపాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి 50 వేల ఇళ్లను సందర్శించారు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాళెంలో వెలసిన శ్రీ మల్లికార్జున సమేత శ్రీ కామాక్షితాయి అమ్మవారి ఆశీస్సులతో గత సంవత్సరం ఆగస్టు 1వ తేదీన జొన్నవాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ నుంచి వెనుతిరగకుండా నిత్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించడం, ప్రభుత్వం నుంచి వారు పొందిన లబ్ధిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించే విధంగా అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట, కొడవలూరు మండలాల్లోని గ్రామాలలో ఆయన పర్యటించారు.

సంక్షేమ పథకాలే ప్రజలకు అండ

కోవూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రజలకు అండ అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కోవూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గంలో 1.07 లక్షల గడపలు తిరగాల్సి ఉండగా గురువారానికి 50 వేల గడపలకు వెళ్లి ప్రజలతో మమేకమైనట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సమన్వయంగా పనిచేయడంతోనే 90 రోజుల్లో 50 వేల గడపలను పూర్తిచేయగలిగామని తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని, రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, తమను ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందజేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కాలు నొప్పి తీవ్రంగా ఉన్నప్పటికీ వైద్యుల సూచనలు పాటిస్తూ అనుకున్న లక్ష్యాన్ని పూర్తిచేయడం సంతోషంగా ఉందన్నారు. 50 వేల గడపలు పూర్తిచేసిన సందర్భంగా కోవూరు సత్రం వీధి సమీపంలో ఉన్న సాయిబాబా మందిరం వద్ద భారీ కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చారు. కార్యక్రమంలో నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, ఎంపీపీ టి.పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు కె.శ్రీలత, మండల ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, సర్పంచ్ విజయ, కోఆప్షన్ సభ్యుడు జుబేర్‌బాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తురకా భాస్కర్, యువజన విభాగం మండల అధ్యక్షుడు మల్లవరపు చిరంజీవి, కేతా మల్లికార్జున, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కవరగిరి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు చిన్నారులకు ఆర్థికసాయం

కోవూరు వడ్డిపాళేనికి చెందిన ఇద్దరు చిన్నారులు పముజుల సుజిత, పముజుల సుచిత్రలకు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున పడుగుపాడు సహకార బ్యాంకులో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు.

చిట్టిచేతులు.. గట్టి సాయం

పొదలకూరు: మాజీ సైనికోద్యోగుల కుటుంబాలను ఆదుకునేందుకు మండలంలోని విరువూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల నుంచి గురువారం విరాళాలు సేకరించారు. ఈ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థిని శాన్విత దాచుకున్న రూ.245 నగదును సైనికోద్యోగుల సహాయార్థం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకుంది. అలాగే పలువురు విద్యార్థులు విరాళాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పరంధామయ్య, మీరాసాహెబ్, కల్యాణ్ పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న విద్యార్థిని శాన్విత

వేరుశనగకు సమృద్ధిగా సాగునీరు

- ఊట దొరువులకు జల కళ

ముత్తుకూరు: సమృద్ధిగా సాగునీరు అందుబాటులో ఉండడంతో మండలంలో వేరుశనగ సాగు సజావుగా సాగుతోంది. ఈ రబీ సీజన్‌లో సుమారు 400 ఎకరాల్లో రైతులు వేరుశనగ సాగు చేస్తున్నారు. గత సంవత్సరం దిగుబడి ఆశాజనకంగా ఉండడం, ధరలు సంతృప్తిగా ఉండడంతో ఈ సీజన్‌లో రైతులు ఉత్సాహంగా సాగు చేస్తున్నారు. ముత్తుకూరు, మామిడిపూడి, పిడతాపోలూరు, నేలటూరు, దొరువులపాళెం, పంచాయతీల్లో మోటార్ల కింద వేరుశనగ సాగు జరుగుతోంది. పంటపాళెం, నారికేళపల్లి, ఈపూరు తదితర పంచాయతీల్లో ఊట దొరువుల నీటితో పంట సాగు చేస్తున్నారు. గతంలో వర్షాభావ పరిస్థితులకు దొరువులు ఎండిపోయాయి. సాగునీటికి కొరత ఏర్పడింది. అయితే గత నవంబర్, డిసెంబర్ మాసాల్లో కురిసిన వర్షాలకు దొరువులు నీటితో నిండిపోవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



వర్షాలకు జల కళ సంతరించుకొన్న దొరువు

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



నెల్లూరు(లీగల్): తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలో పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి మాట్లాడారు. శాసనమండలి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓటును శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. న్యాయవాదులు పద్మాకర్, రంగారావు, సలీమ్, నరసయ్య, మునిరెడ్డి, లతీఫ్, సాయి, షఫీ అహ్మద్, చైతన్య, సునీత, షకీల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా ఊంజల్‌సేవ

నెల్లూరు(బృందావనం): అధ్యయనోత్సవాల్లో భాగంగా నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో రాపత్తు ఉత్సవాన్ని వేడుకగా గురువారం నిర్వహించారు. ఉభయదేవేరులతో కొలువైన రంగనాథుడికి ఉత్తరద్వార ప్రవేశం వద్ద ఊంజల్‌సేవను వేడుకగా జరిపారు. ఏఎస్పీ హిమవతి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు. ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శివకుమార్‌ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

